బర్మా ప్రజాభిప్రాయనిర్మాణం: లంగ్ సేన్‌పర్వవైఖరి —1-వ పేజ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రచారము —3 వ పేజీ

ఆంధ్రపత్రిక.

316431

The Andhra Patrika, Madras. Regd No 1118 Vol 32 THURSDAY 1st November 1945 No 177. వెల ఒకఅణా. {Founder : K. Nageswara Rao.

రాజాజి నాయకత్వం: తమిళకాంగ్రెస్ విమర్శ —1-వ పేజ

వెంటనే శిస్తురివిషన్ ఇవ్వాలి —1-వ పేజ

"ఆసియాలోని పరాధీన ప్రజలందరూ ఏకం కావాలి"

రాజగోపాలాచారిగారి సడవడి విమర్శ

తమిళనాడు కాంగ్రెస్ సేవకుల సభ తీర్మానము

"రాజగోపాలాచారిగారికి నాయకత్వం లేకుండా చేయడం అవసరం"

మధురై, అక్టోబరు 30 తిరుప్పరన్‌కున్రమ్‌లో ఇవ్వాళ ప్రొద్దున తమిళ కాంగ్రెసు సేవకుల సమావేశం ప్రారంభమైంది. ముత్తు రామలింగ తేవార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. దాదాపు 5000 కాంగ్రెసు సేవకులు సమావేశమైనారు. ఏషియా ఖండంలోని వివిధ దేశాలలోనూ జాతీయ చైతన్యం త్వరితంగా జాగృతమౌతోందనీ, 'భారతదేశం విడిచిపో' అన్న నినాదం 'ఏషియా విడిచిపో' అన్న నినాదంగా మారిపోయిందనీ తేవార్ గారన్నారు. ఏషియా ప్రజలు దురాక్రాన్యంలో సామ్రాజ్య పునస్థాపనను సహింపజాలరని అన్నాడు.

1942 ఆగస్టులో కాంగ్రెసు నాయకులు ఎరెస్టు అయిన తరువాత తమిళనాడు ప్రజలు చూపిన వైర్యసాహసాలకు అతడు వారిని అభినందించాడు. 1942 లో భారత స్వాతంత్ర్య సిద్ధికై ప్రాణాలర్పించిన వీరులకు జోహారులన్నాడు.

విషయనిర్ణయ సంఘ సమావేశము

తమిళ కాంగ్రెసు సేవక సమావేశము యొక్క విషయ నిర్ణయ సంఘము వారు ఇవ్వాళ మధ్యాహ్నం సమావేశమై, చిత్తు తీర్మానాల గూర్చి దాదాపు రెండుగంటల సేపు చర్చించారు. కె పి యస్ శ్రీనివాసరశర్మ అధ్యక్షత వహించాడు.

1942 ఆగస్టు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన దేశభక్తులగూర్చి సాంత్వన తీర్మానాలు కావించారు.

ఆంధ్రపత్రిక

నేడు చివరి ఘడియలో మా వీధిలో ఎలెక్ట్రిసిటీ ఫెయిలయినందున, మామూలు ప్రకారము కాపీలు సకాలానికి మెయిలుకు పంపలేకపోయాము. అందుచేత ఈరోజు పత్రిక ఎక్స్‌ప్రెస్‌లో పంపుచున్నాము. చందాదారులకు, చదువరులకు కలిగిన అసౌకర్యమునకు మన్నింపగోరుచున్నాము.

1-11-45 మేనేజరు

అలిపురంజైలులో దీర్ఘ కారావాస మనుభవించిన, కొందరు రామ్నాడ్ జిల్లా కాంగ్రెసు సేవకులకు, క్రిమినల్ లా అమెండ్ ఆక్టును వర్తించేట్లు చేసినందుకును, ఆగస్టు ఉద్యమసమయాన పోలీసువారు దురాగతాలు కావించినందుకును విషయనిర్ణయ సంఘమువారు తీవ్రంగా విమర్శిస్తూ తీర్మానాలు కావించారు.

రాజాజీ ప్రవర్తన

మధుర, అక్టోబరు 30 కాంగ్రెసు భారతజాతీయోద్యమాన్ని స్వాంసం

2 పేజీ చూడుడు

బర్మాజాతీయనాయకునిసూచన

'స్వాతంత్ర్య సంపాదనకు ఐక్యప్రతిఘటన అవసరం'

బర్మా, అక్టోబరు 30 బర్మా జాతీయ నాయకుడు ఆంగ్ సన్ అనేఆయన ఆగ్నేయాసియా ఖండవాసుల స్వాతంత్ర్యపు కోసము 2 వ పాన్ఏషియా సమావేశము వంటిది జరగవలెనని కోరుచున్నాడు.

ఆ సమావేశములో ఇండియా, బర్మా, మలయా, చైనా, ఇండోచైనా, ఇండోనేషియా, సిలోన్, ఫిలిప్పయిన్ దీవులు, జపాన్ ప్రతినిధులు పాల్గొనవలెను. 'రందరున్నూ కలిసి రాజకీయముగానూ ఆర్థికముగానూ అన్యోన్యము ఉపయోగించే పద్ధతి కొన్ని ఆలోచించవచ్చును.

జపాన్ వారు తలపెట్టిన బర్మా జాతీయ సేనకు నుచుసేనా నాయకుడు, ఆ తరువాత బర్మాదేశభక్తుల పక్షాలకు చేరినాడు. ఇప్పుడు ఎటిబర్వృత్తిని వదిలివేసి ఆంటి ఫాసిస్టులీగుకు అధ్యక్షుడయినాడు. ఈలీగులో బర్మాలోఉన్న అన్ని రాజకీయ పార్టీలవారున్నూ ఉన్నారు.

ఈనెల కొకిన కనీసకోర్కెలల్లో బర్మా గవర్నరు సర్ రెజినాల్డ్ డార్మన్ స్మిత్ తన కార్యనిర్వాహక వర్గములో బర్మా జాతీయ వాదులు చెప్పదగినవారికి విఫలులయి పోయినాడు. ప్రతిష్టంభనము ఏర్పడింది.

"చైనా జపాన్ ఫిలిప్పయిన్ల సమస్యలు వేరే వేరేగా ఉన్నప్పటికీన్నీ ఆసియాలో రెండు రాజకీయ శక్తులు ఉండడానికి నేను ఒప్పుకొను. మేము అందరమున్నూ కలసి ఏకముగా ఉండవలసిందే. ఇండోనేషియాలో డాక్టరు సోకార్నో ఒక పత్రము గోడలలో బంధించి ఒక్కణ్ణి ఏమి చేయగలరో చూపిస్తానంటున్నాడు.

మేము బర్మావాళ్లము ఇండియా ఐక్యముగా ఉండవలెనని, బర్మా ఇండియాలు అన్యోన్యము సహాయము చేసుకొంటూ ఉండవలెనని ఆశిస్తున్నాము. మాకున్నూ ఇండియనులకున్నూ సరిసమానమయిన పోలికలు ఎన్నో ఉన్నవి. రాజకీయముగానూ ఆర్థికముగానూ ఒకరికొకరు కోరదగిన బలుకొని హాయిగా ఉండగలము. స్నేహితులము కాబట్టి నిష్కపటముగా మాట్లాడవలెను. బర్మావాండ్లమయిన మాకు ఆజాతి యీజాతి అనేపక్షపాతము లేదు. అయితే ఇండియన్ సమస్యఅనేది బాటఉంది. ఇండియన్ ధర్మస్వాములు మాబర్మాలో ఉన్నారు. బర్మాలోపెట్టుబడిదార్లుగాఉన్నవారు

2-వ పేజీ చూడుడు

హోనాన్‌లో బోస్‌ద్వయం నిప్పుకనుచి హోనాన్‌కు వెళుతున్న స్వతంత్ర భారతనాయకులు సుభాషచంద్రబోస్, రాష్‌బిహారీ బోస్

కాంగ్రెసు నెదిరించిన ఓటమి తప్పదు

నగర జస్టిస్ అభ్యర్థికి ప్రకాశంగారి సలహా

అనకాపల్లి, అక్టోబరు 29 ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంస్థాపకులు శ్రీ టంగుటూరి ప్రకాశంగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు —

ఆంధ్రరాష్ట్రమునందలి నాలుగు సామాన్య స్థానములలోనూ కింటికిని, రెమిరనాడులో నాలుగు స్థానములలో ఒంటికిని కాంగ్రెసుకు పోటీలేదని ప్రకటింపబడినది. కాంగ్రెసు రెంత బలీయమైన సంస్థో ప్రపంచమునకు చాటి చెప్పినందుకు ఈ ప్రాంత పౌరులను అభ్యర్థులను అభినందించుచున్నాను. విశాఖపట్నం ప్రాంతము, తంబాపురం, తిరుచునాపల్లి ప్రాంతము, మధుర - రామ్నాడ్, మలబారు సామాన్య స్థానములు, ఘోస్వాముల స్థానమునకు ఆఖరు నిమిషములో కాంగ్రెసుకు పోటీగా అభ్యర్థులను నిలువబెట్టిరి. కాని ఈ పోటీ బహు దుర్బలమైనది. ఈ పోటీ యంతా నిష్ప్రయోజనమైనదనీ ఫలితములవల్ల స్పష్టముకాగలదు.

జస్టిస్‌పార్టీ అభ్యర్థి ఉపసంహరించుకొనవలెను

రాష్ట్రమునందలి మూడు ముఖ్యమైన స్థానములలో రండింటికి నిలువబడిన జాతీయ ముస్లిమీయ అభ్యర్థులను పోటీచేయుచున్నారు. మద్రాసునగర సామాన్య స్థానమునకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి అమ్ము స్వామినాథన్, జస్టిస్‌పార్టీ అభ్యర్థి శ్రీ పి జానకిరామయ్య మొదలియారుగారు పోటీచేయుచున్నారు. ఈ పోటీ ఫలితమేమిటో వేరుగా చెప్పనవసరములేదు. ఇటీవల జరిగిన వైవిధ్యములలో కాంగ్రెసు అభ్యర్థులకు కలిగిన విజయమును మరచిపోనను జస్టిస్‌పార్టీవారు కాంగ్రెసుకు పోటీగా అభ్యర్థులను నిలుపకుండుటవలనను కాంగ్రెసు అభ్యర్థులకు పోటీలేకుండుటవలనను విజయము కలుగబోవునన్నదని తెనకు తన పార్టీని తెలియజేయుచూ పూర్వము జస్టిస్ అభ్యర్థి తన నామినేషను వాపసుచేసి చాలకాలమునుండి మోసగాళ్ళుగారి పరిపాలనలో కలిగియున్నవారెవరనుటచేతను, గత 25 సంవత్సరములనుండి మద్రాసు మున్సిపాలిటీ

2 వ పేజీ చూడుడు

ఇండోనీసియన్‌ల నణచుటకు భారతీయ సైనికుల ప్రయోగం

బ్రిటిష్ కమ్యూనిస్టుపక్ష పత్రిక నిశితవిమర్శ

లండన్, అక్టోబరు 30 "ఎందుకు పోరాడుతూ ఉన్నాం?" అన్న శీర్షికను బ్రిటిష్ కమ్యూనిస్టుపక్ష పత్రిక డెయిలీ వర్కర్ ఇండోనీసియాలో బ్రిటిష్‌వారి కార్యమును విమర్శించుచూ సంపాదకీయం వ్రాసింది.

"డచ్ ఆధిపత్యము ప్రయోజనం కొరకు ఇండోనీసియాను తిరిగి జయించుటకై బ్రిటిష్ బలమును వినియోగించవలెనా?

"అన్నింటికన్నా విచారకరమైనదేమిటంటే మరొక పరాధీనదేశము - ఇండియా - సైనికులను, భారతీయులు ఏ కార్యార్థమై పోరాడుచూ ఉన్నారో అదే లక్ష్యమ్మీద పోరాడుచున్న ఇండోనీసియనులను అణచివేయడానికి ప్రయోగించడం.

"ఇండోనీసియనుల విరాయుగం చేసి సామ్రాజ్యమును నిలబెట్టే విషయంలో సామాన్య బ్రిటిష్ పౌరులకు ఏమీ అపేక్షలేదు. మరొకటి ఏమిటంటే ఇండోనీసియాను పూర్తిగా విముక్తం చేయడమే లక్ష్యంగా ఇండియా, బర్మా, సిలోన్‌కూ స్వాతంత్ర్యం అవసరమయి

"బ్రిటన్ ఇండోనీసియనుల విరాయుగం చేయకుండుటకు, ఇండోనీసియా తాత్కాలిక ప్రభుత్వంతో డచ్ అధికారులు రాయబారాలు జరుపుటకు తీసుకురావాలి.

"ప్రాముఖ్యతగల అంతర్జాతీయ పరిస్థితులను బ్రిటిష్‌ప్రజలు కార్మికపక్షమునకు అధికారము ఇచ్చినచో ఇండోనీసియాలో నిర్బంధంగా లాగివేయుచు చేసుకొని యుద్ధ విధానము నుంచి తొలగిపోవాలి."

"ఆంధ్రపత్రిక" నిధి

ఇంతవరకూ వసూళ్లు-- రు. 9013-7-0

తుపాను బాధితులకు సహాయము చేయండి

గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి విశాఖపట్నం జిల్లాలు తుపాన్ వలన దారుణముగ నష్టపడినవి.

పంటలు పోయినవి. ఇళ్లు కూలిపోయినవి.

వేలకొలది ప్రజలు తిన తిండిలేక, నిలువ నీడలేక, కట్ట గుడ్డలేక అల్లాడుతున్నారు.

వారందరికి తక్షణ సహాయం అవసరము.

జిల్లాకు అధమం రెండులక్షల రూపాయిలవరకూ కావలసి ఉంటుందని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి అంచనావేసి విజ్ఞప్తి చేసియుండెను.

ప్రతివారూ తమ శక్తికొద్దీ వెంటనే సహాయముచేయాలి.

తుపాన్ బాధితుల సహాయనిధిని 'ఆంధ్రపత్రిక' ఏర్పరచినది.

ఈ నిధికివచ్చిన మొత్తములు కేంద్రసంఘమునకు పంపబడును.

విరాళములు పంపువారు "తుపాన్ బాధితుల సహాయనిధి"అని ఆంధ్రపత్రిక కార్యాలయం, తంబుచెట్టివీధి మద్రాసుకు మనియార్డరు ద్వారాగాని చెక్కుద్వారాగాని పంపవచ్చును.

31 వ తేదీ వచ్చిన మొత్తములు:

శ్రీ కిలగర కృష్ణరావుగారు	ఏలూరు	116-0-0
శ్రీ డాక్టర్ కె యన్ కేసరిగారు	మద్రాసు	116-0-0
కిర్నూలు పట్టణకాంగ్రెస్ కమిటీవసూలు శ్రీ కె వి కృష్ణమూర్తిరావుగారిద్వారా		108-11-0
శ్రీ వై వి రావుగారు (జగదీశ్ పిలింసు)	మద్రాసు	101-0-0
కె సీతారామరావుగారు ప్రొప్రయిటరు మాడరన్ కేఫ్,	,,	50-0-0
శ్రీ ఏ రామారావుగారు	ఏలూరు	30-0-0
శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు	మద్రాసు	25-0-0
శ్రీ ఋష్యేంద్రమణి, నెల్లూరు		25-0-0
శ్రీ పత్రసాల పోరుప్పశెట్టి అండు బ్రదర్సు	తిమ్మనచర్ల	25-0-0
శ్రీ తాలింకి సుబ్రహ్మణ్యంశెట్టిగారు	చిత్తూరు	25-0-0
శ్రీ వి వి సుబ్బారావుగారు	గుంటూరు	20-0-0
అర్వరసాయనశాలలోని ఉద్యోగబృందము	ముక్త్యాల	15-0-0
శ్రీ గుత్తి మీరయ్య అండ్ బ్రదర్స్‌వారు	పందిళ్లపల్లి	15-0-0
శ్రీ మెట్టుడిశెట్టి రామస్వామిశెట్టి అండు పార్థిరాయుడుచంద్రశెట్టిగార్లు	చిత్తూరు	10-0-0
శ్రీ ఏ తిమ్మప్పగారు	కదిరి	10-0-0
శ్రీ నుల్లెల శ్రీరామమూర్తిగారు	కెజవాడ	10-0-0
శ్రీ యస్ వి సుబ్బయ్యశెట్టి ప్రొప్రయిటరు బి వెంకటరమణ మేనేజరు, కృష్ణబేకరీ	మద్రాసు	10-0-0
శ్రీ టి వెంకట్రావుగారు	తాడిపత్రి	5-0-0
శ్రీ రామా లంచ్ హోమ్	రేణిగుంట	5-0-0
శ్రీ యం నన్నప్పగారు	అనంతపురం	5-0-0
శ్రీ గునుపూడి రాధాకృష్ణయ్యశెట్టిగారు	కావలి	5-0-0
శ్రీ గునుపూడి సుబ్బరాయుడుశెట్టి అండు బ్రదర్సు,	మద్రాసు	5-0-0
శ్రీ అల్లాడి విజయసారథిరావుగారు	తేనాలి	2-0-0
శ్రీ వల్లంటి సుబ్రహ్మణ్యంగారు	దామరపాకం	1-0-0
శ్రీ కె, యం రాజశెట్టి అండు బ్రదర్స్	సత్రవాడ	1-0-0
శ్రీ జి రామలింగారెడ్డిగారు	మహాల్	1-0-0
శ్రీ అప్పనగుంటి రామకోటయ్యగారు	ఉప్పులూపాడు	1-0-
శ్రీ కొండ్రు సుబ్బయ్యశెట్టిగారు	లింగుల	1-0
నిన్నటివరకూ వసూలు	రు	8269-
మొత్తం	రు	9013-

జావాలో బ్రిటిష్ సేనాని హత్య

బటేవియా, అక్టోబరు 31 జనరలు ఎ డబ్ల్యు ఎ మల్లరీగారు, ఇండోనేషియన్ ఇంఫర్మేషన్ శాఖాధిపతి శ్రీచంగారి ల్యాచేయబడినట్లు జనరలు క్రిస్టిసన్‌గారు ప్రకటించినట్లు సాయంకాలం ఇండోనేషియా నాయకులతో

[illegible]

డా॥ సోకార్నో బాధ్యుడు

బ్రిగేడియరుమల్లిగారిహత్యకు —॥ సోకార్నోగారిబాధ్యుడు కారాదనీ యనిఅడుగు, జనరల్ క్రిస్టిసన్‌గారు అవునని

జావా [illegible] సమరాంగ్‌నంగు తిరిగి హత్యకు ప్రోగాబడియున్నవి. సింగపూరునుండి విమానాలపై సేనలు వచ్చిన

నోటీసులు

ఇందువల్ల తెలియచేయునదేమనగా

అడబాల శ్రీమన్నారాయణ, యీ వెంకటరత్నం (భీమవరం) అను మేము "దిల్‌ఖుష్ సిగర్ వర్క్సు" అను పేరుతో చాలకాలమునుండి వ్యాపారము చేయుచు నెం. 3816 రుప కలకత్తా సోలిశిస్ట్రారువారివలన 26-7-45 తేదీన రిజిస్టరు పొందియున్నాము. కాబట్టి సదరు పేరుతోగాని ఆ పేరును అనుకరించుచేర్పుతోగాని యితరులు ఎవరును ఏవిధమైన వ్యాపారము చేయరాదు అట్లు చేసినచో మాకు కలిగే నూనష్టమును వారిపై సివిల్ క్రిమినల్ చర్యలు జరిపి రాబట్టుకోబడునని యిందుమూలముగా తెలియచేయుచున్నాము.

భీమవరం 29-10-45 | అడబాల శ్రీమన్నారాయణ యీ వెంకటరత్నం.

పెదవేగి అరణ్యం కట్టెపుల్లల వేలంవాయిదా

శ్రీ చల్లపల్లి రాజావారికి పెదవేగి గ్రామములో గల అరణ్యంలోని కట్టెపుల్లలు, కర్ర 4-11-45 తేదీన వేలం వేయుచ్ఛబడునని పత్రికలలో ప్రకటించితిమి. ఇటీవల సంభవించిన తుపాను యిబ్బందులవలన వేలంపాట 4-11-45 తేదీన జరుపబడదు. తిరుగా వేలంతేదీ పత్రికలలో ప్రకటించబడును

గో లక్ష్మీనరసయ్య, దివాన్

30-10-45

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్

ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్ డిక్షన్

ఓ పి నెం 222 ఆఫ్ 1945

1913 ఇండియన్ కంపెనీస్ ఆక్టు విషయములోను నవీనభారత్ పిక్చర్సు లిమిటెడ్ విషయములోను

పిటీషనరు ప్రాజ్యోతి ఫిలింసు లిమిటెడ్ (లిక్విడేషనులో వున్నది)

పైన తెలిపిన పిటీషనరుయొక్క పిటీషనుమీద, 1945 వ సం॥ అక్టోబరు 26-వ తేదీ పైవిషయమున మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్ వారి వుత్తరువు ప్రకారము, ఇండియన్ కంపెనీస్ ఆక్టు క్రింద పైకంపెనీ కోర్టువారిచే వైండప్ చేయబడుటకు ఆజ్ఞాపింపబడినది,

మద్రాసు 29-10-45 | జి. వసంతపాయ్, పిటీషనరు తరఫు అడ్వొకేటు.

పెండరు నోటీసులు

ఈ మునిసిపాలిటీకి కావలసిన చెత్త బుట్టలు, సిమ్మెంటు చెత్తకుండీలు, మైలు డిస్టాల పెండర్లు 10-11-45 తేది సాయంత్రం 4 గంటలవరకు తీసికొనబడును తక్కిన పూర్తి వివరములకు దరఖాస్తుతో భళ్ళరూపాయి చెల్లించినపైని శ్రీ కమీషనరుగారివద్ద బడయవలయును

అనకాపల్లి 25-10-45 | కమీషనరు, అనకాపల్లి మునిసిపాలిటీ

ఆంధ్ర యూనివర్సిటి, గుంటూరు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, 1947-వ సంవత్సరపు పరీక్షలకు తెలుగు ఉర్దూ ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షా గ్రంథములను ముద్రించుటకు 1945-వ సం॥ నవంబరు 26 సోమవారము పగలు 12 గంటలవరకు, గుంటూరు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారికే శీలువేసిన టెండర్లు తీసికొనబడును మిగతా వివరములు రిజిస్ట్రారుగారికి వ్రాసి తెలిసికొనవచ్చును

కే వి గోపాలస్వామి, రిజిస్ట్రారు,

25-10-45 యూనివర్సిటీఆఫీసు, గుంటూరు.

ప్రకటన

బలభద్రరాజారావు అండు కో., అనుపేరుతో వున్న వ్యాపారములో వర్కింగు పార్టనరుగావున్న కలివేటి రామమూర్తిగార్కి ది 25-10-1945 తేదీలో యీ ఫరంలో యేవిధమైన సంబంధములేదని స్పష్టమయిన లిఖితములు వారు కొనియున్నారు. సదరు లిఖితప్రకారం ఇచ్చి పుచ్చుకోవలసిన యావత్తు సొమ్ము నాకు కలిగింపబడివున్నది. గనుక సదరు ఫరంతో వార్కి యేవిధమయిన సంబంధములేదు. వారితో ఫరంతరఫున యేవిధమైన dealings జరిగించినను నాకు యెట్టిబాధ్యతయు లేదు.

కడదవోలు, 27-10-45. | బలభద్ర రాజారావు.

బహుమతి రు. 1,000

నిలిచిన ఋతుస్రావము

"మెనో లైఫ్ పిల్సు" అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో దక్కువరకును. వెల రు 5/8 "మెనో లైఫ్ స్పెషల్" ఋతుస్రావమును వెంటనే రేతుర్పు శక్తిగలది! వెల రు 12/4/- గ్యారంటీ. "గర్భనిరోధమునకు వంపా" 5 నం॥ కొత్తకొలత గర్భ నిరోధమునకు గ్యారంటీ వెల రు 5/4 నిరంతర గర్భనిరోధమునకు రు 10/4/- పిల్లలవల్ల సుఖములేదని విసిగించిన వారికి రూ. 1,000 బహుమతి 3 (2-30

KAVIRAJ L SIGHA (A. P. M.)
GAWALMANDI, LAHORE.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆశ్వ బ॥ ద్వాదశి 1945 సం॥ నవం 1 గురువారం

కు॥ద్వా రా॥8-55 ఉ॥ రా॥ 11-0 శేషర్జ్యం ఉ 6-41 కు.

బ॥త్రయోదశి నవం 2 శుక్రవారం

కు॥ త్ర రా॥11-23 మ॥ రా॥ 1-1 వర్జ్యం ప 8-4 మొ॥ 9-48 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆశ్వ బ॥ ద్వాదశి

గురువారము

అగ్నేయ ఆసియా

కాంగ్రెస్ అధ్యక్షుని ఆదేశానుసారముగ దేశమంతటా అగ్నేయ ఆసియా ఉత్సవములు జరిగినవి పాశ్చాత్య సామ్రాజ్య సేనలు ఆసియాను వదలివెళ్లవలెనని భారత ప్రజానీకము ఏకకంఠముగ ఘోషించినది ఇండోనీసియా, ఇండోచైనాలో స్వాతంత్ర్యశక్తుల నణచివేయుటకు భారత సేనను ఉపయోగింపరాదనియు, ఆదేశములనుండి వెంటనే భారత సేనల ఉపసంహరించ వలసినదని ప్రభుత్వమును హెచ్చరించుచు తీర్మానములు చేయబడెను ఇండోనీసియనుల స్వాతంత్ర్య పోరాటము యెడ భారతీయులు తమ సానుభూతిని అసందిగ్ధముగ ప్రకటించిరి. శాంతిభద్రతలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యములు అవిభాజ్యమని నిరూపించిరి.

కాని సామ్రాజ్యశక్తులు వీటి ప్రాధాన్యమునుగాని, ఆసన్నమగుచున్న తమ అవసానదశను గాని గుర్తించినట్లు కనుపించుట లేదు అగ్నేయ ఆసియా సమస్యను పరిష్కరించుటకు ఇప్పటికి ఎట్టి ప్రయత్నమూ జరుగలేదు కేవలము ఉష్ట్రపక్షి విధానమునె పాశ్చాత్య సామ్రాజ్యములన్నియు అనుసరించుచున్నవి తమ అపార ఆయుధబలముమీద ఆధారపడె తమ విధానమును నిర్ణయించుకొని, కార్యక్రమమును కొనసాగించుచున్నవి

ప్రాక్దేశములపై ప్రాజాపత్యము వహింపగలమని పాశ్చాత్యులు ఇంకను భావించుట విచిత్రముగనున్నది అగ్నేయాసియా దేశములు అన్నియు చైతన్యమును పొందినవి స్వపరిపాలనకు, స్వాతంత్ర్యమునకు సిద్ధమైనవి. ఐక్యప్రతిఘటనకు తయారగుచున్నవి పిరి పురోగమనమును అరికట్ట ప్రయత్నించిన తృతీయ ప్రపంచసంగ్రామము ప్రారంభము కాకతప్పదు.

బర్మా మాజీ మంత్రి యు. టి. మాంగ్ ప్రసంగము, అగ్నేయాసియా భావమెట్లున్నది స్పష్టము చేయుచున్నది. త్వరలోనే అగ్నేయాసియా దేశముల కామన్వెల్త్ ఏర్పడగలదని తామాశించుచున్నట్లు మీరు ప్రకటించిరి. బర్మా జాతీయనాయకుడు ఆంగ్ శాన్ "అగ్నేయాసియా దేశముల ఐక్యత అత్యంతావశ్యకమ"ని హెచ్చరించిరి. పరాధీన ప్రజల సమావేశ మొకటి జరుగవలెనని, అందు స్వాతంత్ర్యసంపాదనకు ఐక్యప్రతిఘటనాకార్యక్రమమును ఏర్పాటు చేసుకొనవలెనని మీరు సూచించిరి. అగ్నేయాసియా యందలి స్వాతంత్ర్య శక్తుల సంఘటిత పరచవలసిన తరుణ మాసన్నమైనదనుట సందేహములేదు. నా మ్రాన్యశక్తులు తెప్పరిల్లుకొని, ప్రస్తుతము ఇండో-చైనా, జావాలో రేగుచున్న స్వాతంత్ర్యజ్వాలల నార్పివేయ కలుగుటకు పూర్వమె ఇట్టిది జరుగుట యవసరము. పరాధీన ప్రజలందరి స్వాతంత్ర్యము కొరకు పోరాడుచున్న భారత జాతీయ కాంగ్రెసు ఈ పనికి పూనుకొనవలసియుండును. అగ్నేయాసియా దినోత్సవానంతరము జరుగవలసిన పనిఇదియె.

వెంటనే జరుగవలెను

తుపానువలన కోస్తాజిల్లాలకు సంభవించిన నష్టము అపారమేనని అధికారులున్నూ అంగీకరించిరి. కాని తుపాను బాధితుల అవసరములకు తగినట్లుగ ధనమును మంజూరు చేయలేదు. వివిధప్రాంతములనుంచి వస్తున్న వార్తల వలన సహాయ కార్యక్రమము తగినంతగ జరుగుచున్నట్లు కనుపించదు.

అనధికార సంఘములు ఎంత చేసినను, ఏమి చేసినను బాధితుల కనీసావసరములయినను తీరజాలవు. ప్రభుత్వ అంచనాప్రకారమే వేలాది పేదలు గృహహీనులై రి అన్నపత్రములు లేక అల్లాడుచుండిరి పరోపకార సంస్థలు ఈ సమస్యలను పరిష్కరింప జాలవు కొన్ని వస్తువుల రవాణాపై గల నిషేధములు, అసలు మామూలు రవాణా సౌకర్యముల లేమి వలన, గృహనిర్మాణమున కవసరమగు పరికరములు, మానరక్షణ కవసరమగు వస్త్రములు, క్షుద్బాధా నివారణ కవసరమగు ధాన్యము అందుట దుర్లభమగుచున్నది రవాణా విషయమున ప్రభుత్వ మెట్టి ఏర్పాటులు చేసినదో తెలియదు

అనేకమంది వర్తకులు వస్తురూపేణా సహాయము జేయ సిద్ధముగ నున్నను వస్త్రముల ఎగుమతి, విక్రయం విషయమున గల ఆంక్షలయిలు కమీషనరు ఉత్తరువులవలననూ, ధాన్యము విషయమున సివిల్ సప్లయిస్ కమీషనరు ఉత్తరువులవలనను ఏమియు చేయలేకుండిరి రాష్ట్రమున ఏ ప్రాంతమునుండి అయినను, తుపాను బాధితులకుగాను ధాన్యము, వస్త్రములు ఇత్యాదివరుకును పంపుటకు ప్రభుత్వము వారు విలు కలిగింపవలెను

సహాయకార్యక్రమము వడిగా జరుగుతూ ఉన్నట్లు కనుపించదు ప్రభుత్వ అధికారులు తమ మామూలు దోరణిని అనుసరించిన వంగరాష్ట్రములో వలెనే క్షామనివారణ సాధ్యమైనను అధికారుల విపరీతవైఖరి వలన పరిస్థితులు విషమింపవచ్చును త్వరితగతిని పని జరుగవలసియున్నది.

క్రిస్తు రిమిషన్ విషయములో నష్టపడిన రైతులు ఈ నెల 7 వ తేదీలోగా దరఖాస్తులు పెట్టుకోవలెనని ప్రభుత్వమువారు ఉత్తరువుచేసిరి. ఈ వ్యవధి చాల దనియు, నెలాఖరువరకూ గడువును పెంచవలసిందనియు కేంద్రసహాయక సంఘం కార్యదర్శి తెన్నేటి విశ్వనాథముగారు ప్రభుత్వమును కోరుచున్నారు. లధికారులిందుకు అంగీకరించెదరని విశ్వసించుచున్నాము. ఇలాంటి పరిస్థితులలో రెమిషన్ ఇవ్వడము సరిగ్గాజరుగుటలేదు. గ్రామాధికారుల మొదలు జిల్లాకలెక్టరువరకు ఇందుకు బాధ్యులు. నష్టపడినవారందరికీ, అజ్ఞానంవల్ల దరఖాస్తులు పంపుకోలేకపోయినను, రెమిషన్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఈ విషయమున అధికారులు ఎక్కువ శ్రద్ధవహించి పని చేయుదురని ఆశించుచున్నాము.

సి. ఆర్. నాయకత్వం

(1-వ పేజీ తరువాయి)

చేయడానికై బ్రిటిషు సామ్రాజ్యవాదము యుద్ధము చేస్తూవచ్చిన సమయంలో భారతజాతీయులకును కాంగ్రెసుకును వ్యతిరిక్తమైన శక్తులతో చేసులు కలిపివందుకును, 1942 ఆగస్టు తీర్మానాన్ని ప్రతిఘటించినందుకును, ప్రజలవలంబించిన ఆత్మరక్షణ విధానాన్ని ఆక్షేపించి సామ్రాజ్యవాదానికి దోహద మిచ్చినందుకునూ, సి. రాజగోపాలాచారి గారిని తీవ్రంగా విమర్శిస్తూ సభ కధ్యక్షతన వహించిన యజ్ఞేశ్వరశర్మ గారు ఇవ్వాళ సాయంత్రం సమావేశంలో ఒక తీర్మానం ప్రతిపాదించారు.

తమిళనాడు కాంగ్రెసు సంఘము మీద అట్టి ప్రముఖుని నాయకత్వం విధించడానికై జరుగుతున్న ప్రయత్నాలను కూడా ఆ తీర్మానము విమర్శించింది; రాజకీయాలలో మితవాదులను ప్రతీపగాములను అయినట్టివారిని కాంగ్రెసు నుంచి నిర్మూలించవలెననియూ, అందుచేత రాజగోపాలాచారిగారికి నాయకత్వం లేకుండా చెయ్యడం అవసరమనిన్నీ ఆ తీర్మానములో వ్యక్తపరిచారు.

యజ్ఞేశ్వరశర్మగారు ఈ తీర్మానం ప్రతిపాదిస్తుండగా, సి. రాజగోపాలాచారి గారి అనుకూలురు గందరగోళం చెయ్యడం ప్రారంభించారు. సమావేశం సక్రమముగా జరగనీయకుండా అల్లరిచేసి నట్లయితే పోలీసులను పిలిపించడానికి కూడా తాను సంకోచించనని అధ్యక్షుడు శర్మగారన్నారు దీనితో గందరగోళం సమసిపోయింది తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఉపన్యసించడానికి ప్రతివాడికీ అర్హత ఉందనిన్నీ, కాని అల్లరి పనికి రాదనీ, శర్మగారన్నారు అల్లరి తగ్గిపోయిన తరువాత, శర్మగారు తీర్మానాన్ని ముత్తురామలింగ తేవార్ గారిచేత తిరిగి చదివించారు

మద్రాసు హరిజన సేవక సంఘ కార్యదర్శియైన ఎల్ ఎన్ గోపాలస్వామి గారు తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ ఉపన్యసించారు అనంతరం, ఆగస్టు తీర్మానము పాకిస్థాన్ సూత్రము గూర్చి రాజగోపాలాచారిగారి అభిప్రాయాలను వివరిస్తూ గాంధీజివ్రాసిన ఉత్తరం చదివారు

పట్టాభిరామయ్యగారుకూడా తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ మాట్లాడారు తమిళనాడు కాంగ్రెసుసంఘ కార్యదర్శియైన శ్రీ అన్నామలైపిళ్లైగారు తీర్మానానికి ప్రతికూలంగా ఉపన్యసించారు, గాంధీగారి సూత్రాలను నాయకత్వాన్నీ స్వీకరించికూడా, రాజగోపాలాచారిగారి విషయమై గోపాలస్వామికి గాంధీజీ వ్రాసిన ఉత్తరం శిరోధార్యంగా మన్నించకపోవడం చాలా శోచనీయమన్నారు, సమావేశమైనవారు గాంధీజి సూచించిన కార్యక్రమాలను రాజకీయ విధానాలను హృదయపూర్వకంగా స్వీకరిస్తున్నామని చెప్పడమేతప్ప అనుసరించలేదన్నారు

తీర్మానప్రతిని కూలంకషంగా చర్చించి, అభిప్రాయాలలో తనకూ రాజగోపాలాచారిగారికీ సుద్దుక్కూ చెన్నుముద్దకూ ఉన్నంత భేదమున్నదని గాంధిగారే అన్నారని, ముత్తురామలింగ తేవార్ గారు చెల్లడించారు ఇప్పటికీ కాంగ్రెసు 1942 ఆగస్టు తీర్మానాన్నే అంటిపెట్టుకొని ఉన్నదని నిరూపించడానికి గాను, అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు గత సమావేశంలో కావించిన తీర్మానంలోంచి కొన్ని భాగాలను తేవార్ గారు పునరావృత్తం చేశారు

అటుపిమ్మట, తీర్మానం మీద సభికుల వోట్లు తీసుకున్నారు సభికులలో అత్యధిక సంఖ్యాకులు తీర్మానానికి అనుకూలంగా వోటుచేశారు ఈ విధముగా సభవారు తీర్మానము నామోదించడమైనది.

సమావేశము ముగింపుచేస్తూ యజ్ఞేశ్వరశర్మగారు ఇలా ఉపన్యసించారు:—"తమిళనాడులో ఇప్పుడు రాజగోపాలాచారిగారి పట్ల ప్రతికూలత తీవ్రమైంది. కాని, కాంగ్రెసు యొక్క భవిష్యద్విధానము భావి కార్యక్రమాల విషయంలో తమకూ రాజగోపాలాచారి గారికీ ఎట్టి అభిప్రాయభేదము లేదని కార్యవర్గముగాని గాంధీజీగాని నమ్మజెప్పినట్లయితే, తిరిగి రాజగోపాలాచారిగారినే నాయకునిగా స్వీకరించడానికి తమిళనాడు కెట్టి ఆక్షేపణ ఉండదు." ముత్తుస్వామి వల్లతరసుగారు ఆగస్టు ఉద్యమములో ప్రాణాలర్పించిన కొందరు కాంగ్రెసుసేవకుల చిత్రపటాలను ఆవిష్కరించారు.

అనంతరం సమావేశం ముగిసినది.

కార్యవర్గ సమావేశం

మధురై, అక్టోబరు 30: ఇవ్వాళ ప్రొద్దున తమిళ కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహకవర్గమువారు సమావేశమై, లేపటి కాంగ్రెసు సంఘ సమావేశము ఎరుర్కొనవలసిన సమస్యల గూర్చి చర్చించారని తెలియవచ్చింది. మధ్యాహ్నం తిరిగి సమావేశం జరుగుతుందనీ, ఈ సమావేశంలో అంత్యనిర్ణయాలు జరుగవచ్చుననీ కూడా తెలియవచ్చింది. తమిళ కాంగ్రెసు సంఘానికి రాజగోపాలాచారిగారి ప్రత్యావర్తనము విషయమై ఉభయపక్షాలకు రాజీ కుదర్చడానికిగాను ఆఖరి ప్రయత్నములు జరుగుతున్నాయని తెలుస్తోంది. సమావేశం చాలసేపు జరిగింది. కాని, రాజీ కుదిరినట్లు నాయకుల ముఖాల్లో ఏమీ కనిపించడం లేదు. లేపటి తమిళకాంగ్రెసుసంఘ సమావేశంలో ఆమోదార్థమై కార్యనిర్వాహక వర్గమువారు కొన్ని తీర్మానాలు కావించారు. రాష్ట్ర కాంగ్రెసుసంఘానికి తిరుచెంగోడ్ ఎన్నికవిషయమై చాలా దుష్ప్రచారం జరుగుతుందనీ, ఏ.సి.ఐ.సి. సి. సి. సి. నిబంధనలే కార్యనిర్వాహక వర్గమువారు అనుసరించారని అందుచేత ఎన్నిక సక్రమమే అనీ కమిటీవారు ఒక తీర్మానం కావించారు. 1942 ఆగస్టు ఉద్యమంలో స్వార్థరహితమైన ఆత్మత్యాగాలు కావించిన వారికినీ, 70 వ జన్మదినోత్సవ సందర్భాన సర్దార్ వల్లభాయ్‌పటేల్ గారికిని అభివందనా లర్పిస్తూ వేరే ఒక తీర్మానం కావించారు. ఇండోనీషియా, ఇండోచైనా జాతీయోద్యమాల గూర్చియు, స్వతంత్ర భారత సైనికుల గూర్చియు కమిటీవారు కొన్ని తీర్మానాలు కావించారు.

కార్య నిర్వాహక వర్గానికి రాష్ట్ర శాసనసభ అభ్యర్థులను ఎన్నుకొనే అధికార మిస్తూ వేరే యింకో తీర్మానం కావించారు

తమిళనాడు జాతీయ ముస్లిం సమావేశము

తిరువ్వరంకుండ్రం, అక్టోబరు 30 తమిళనాడు జాతీయ ముస్లింలు ఎం ఎస్ అబ్దుల్ హకీమ్ సాహెబ్ అధ్యక్షతన నేడిక్కడ సమావేశమైనారు భారతదేశ ముస్లింలకు లీగు ఏకైక ప్రతినిధి కాదనిన్నీ, ఇతర ముస్లిం సంస్థలను బ్రిటిషు ప్రభుత్వము గుర్తించడం లేదనీ, అబ్దుల్ హకీమ్‌గారు ఉద్ఘాటించారు లీగు ప్రచారంతో మోసపోక, భారత స్వాతంత్ర్య సాధనకై ఏకగ్రీవంగా కలిసికట్టుగ పనిచేయవలెనని ప్రోత్సహించారు ప్రత్యేక నియోజకవర్గాలను రద్దుచేసి సంయుక్త నియోజకవర్గాలను స్థాపించడానికై కాంగ్రెసు పాటుపడవలసినదని కోరుతూ సమావేశంలో తీర్మానం కావించారు పాలస్తీనాలోకి యూదులు వలసవెళ్లడం గూర్చి కూడా విమర్శిస్తూ సభికులు తీర్మానించారు

'రాజాజీ ద్రోహికాడు'

గోపాలస్వామిగారికి గాంధీజీ లేఖ

మద్రాసు, అక్టోబరు 30 ఆగస్టు ఉద్యమంలో పాల్గొనకపోవడంవల్లనూ, పాకిస్థాన్ విషయమై భిన్నవైఖరి నవలంబించినందుననూ, రాజగోపాలాచారిగారు కాంగ్రెసును నిరసించినట్లేరని వారిపై మోపబడుతున్న అభియోగము విషయమై తమిళనాడు వారిజనసేవకసంఘ కార్యదర్శియైన ఎల్ ఎన్ గోపాలస్వామి గారు గాంధీజికొక ఉత్తరం వ్రాశారు అక్టోబరు 27 న పూనానుంచి దీనికి జవాబిస్తూ గాంధీజీ గోపాలస్వామి కిలా వ్రాశారు "రాజాజీగూర్చి మీరు వ్రాసిన ఉత్తరం అందింది ప్రజలుచేసిన అల్లరుల విషయంలో మాత్రము నాపాలగాని కాంగ్రెసుకుగాని ఏవిధమైన సంబంధములేగు చాలా తొందరపడి అనేకమంగిని సాముదాయంగా ఎరెస్టు చేయడంవల్ల ప్రజలు రోషావేశులై చెలరేగిరనే విషయంలో సందేహం లేదు శాసనోల్లంఘ నోద్యమము నా చేతనే ప్రారంభింప బడవలసయుండెను, కాని అట్టి దానిని నేను ప్రారంభించి యుండనే లేదు కొన్ని చోట్ల ప్రజలు నియమనిగ్రహాలు లేకుండా ప్రవర్తించారు. కాని ప్రజలుచేసిన దౌర్జన్యాల కంటె ప్రభుత్వము వివేచనా రహితంగా అమలు జరిపిన దౌర్జన్యమే మితిమీరి పోయినది. రాజాజీ ద్రోహం చేశాడనడం ఆయన తత్వాన్ని అర్థం చేసుకొనక తేక పోవడమే అవుతుంది. ఆయనవంటి సజ్జనుడు నీచమనేది చేయజాలడు.

ఆయన నిర్వచించిన వ్యవహార సూత్రంలో నాకు నమ్మకంకలగబట్టే నేను దానిని అమోదించాను."

గంజాం - విశాఖపట్నం నియోజక వర్గం

శ్రీన్యాయపతి నారాయణమూర్తికి ఇద్దరు పోటీ

విశాఖపట్నం, అక్టోబరు 30: గంజాం విశాఖపట్నం నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి న్యాయపతి నారాయణమూర్తి గారికి మాత్రమే పోటీ ఉంది. మద్దిపట్లాభిరామిరెడ్డిగారూ, హరికృష్ణసాహుగారూ నామినేషన్లు దాఖలుచేసినారు. ముగ్గురి నామినేషన్లు సర్రిగానే ఉన్నాయని రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించాడు. ఉపసంహారం వ్యవధిముగిసింది. ఎవ్వరూ ఉపసంహరించుకోలేదు.

బర్మాలో ప్రతిష్టంభన

బర్మా గవర్నరుకు కార్యవర్గ సభ్యులు లభించుట లేదు

రంగూను, అక్టోబరు 30 : నేడు బర్మా ప్రభుత్వము యీ క్రింది ప్రకటన చేసెను:

బర్మా గవర్నరు తనకార్యవర్గ సభ్యులుగా 15 మందిని నియమించుటకు నిశ్చయించెను. అందుకుతగినవారిని నలుగురిని నిర్దేశించగలిగెను. "సైనిక శాఖ (2) సరిహద్దు ప్రాంతాల వ్యవహారశాఖ (3) స్వదేశాంగ వ్యవహారశాఖ (4) భజనాశాఖ - ఈ నాలుగు శాఖలకు తగినవారిని నలుగురిని నిర్దేశించగలిగెను.

బర్మాలోని ఆంటీ ఫాసిస్టు లీగువారు 11 మందిని కార్యవర్గ సభ్యులుగా నుండుటకు నిర్ణయించి బర్మా గవర్నరుకు తెలియజేశారు. అందుకు బర్మా గవర్నరు సమ్మతించాడు. తాను మొదట నిశ్చయించుకొన్న ప్రకారముగా 15 మంది కార్యవర్గ సభ్యులను గాక 11 మందిని మాత్రమే ప్రస్తుతము నియమించి ప్రభుత్వ వ్యవహారములను సాగించు చుండుటకు నిశ్చయించు కొన్నాడు. కాని ఆంటీ ఫాసిస్టు లీగువారు ఒక షరతును నిబంధించారు. తమ పార్టీ తరఫు వారు ప్రభుత్వ కార్య నిర్వాహకులుగా నున్నయెడల, వారు నిర్వహించెడి వ్యవహార కార్యములను గూర్చి తమ పార్టీయొక్క కార్యవర్గమునకు తెలియచేస్తూ ఉండవలెననియు పార్టీ అధికారుల యొక్క ఉత్తరువు ననుసరించి వ్యవహరిస్తూ ఉండవలెననియు షరతు నిర్ణయించారు యీ షరతుకు బర్మా గవర్నరుగారు అంగీకరించ లేదు అందువల్ల ఆంటీ ఫాసిస్టు లీగు పార్టీ వారితో బర్మా గవర్నరు సంప్రతింపులను విరమించాడు ఈ సంభాషణలు నిల్చిపోవుటవల్ల గవర్నరుయొక్క కార్య నిర్వాహక వర్గము ఏర్పడలేదు ప్రతిష్టంభన ఏర్పడింది

ఇండోచైనాలో జాతీయవాదుల ప్రతిఘటన

మెకాంగ్ నదీముఖంవద్ద పలుచోట్లలో ఫ్రెంచినేనలు దిగినవి

సైగాన్, అక్టోబరు 30 ఇండోచైనా యందలి మెకాంగ్ నదీముఖం ప్రాంతమున పలుచోట్లలో ఫ్రెంచిసేనలుదిగి నైరుతి భాగమంతటనుండ జాలీయసేనలను తుడిచివేసే ఉద్దేశ్యంతో కత్తెరవ్యూహం సాగిస్తున్నవని రాయిటరు విలేఖరి తెలుపుచున్నాడు సైగాన్‌కు దక్షిణాన 25 మైళ్లదూరంలో ఫ్రెంచివారు యిదివరకే ఆక్రమించుకొన్న గోకాంగ్ ప్రాంతంలో ప్రెంచి యుద్ధనావ రిక్రూట్సుండి దిగిన ఫ్రెంచిసైనికులు మైతో అనే వోటనుంచి పురోగమించిన ఫ్రెంచి సాయుధ డివిజనును కలుసుకొన్నారని యీ వార్త రంగూను రేడియో ప్రకటించింది

నిన్న ఫ్రెంచివారికి జాతీయ సేనలకు తీవ్రసంఘర్షణలు జరిగినవి కాని ఫ్రెంచివారిలో ఒకడు చనిపోవుటయు, మరొకడు గాయపడుటయు మాత్రమే జరిగెను

ఫ్రెంచిసేనలు ఆక్రమించిన భాగాలలో స్థానిక ప్రజలు పరిపాలన పనులకు వెళ్తూ ప్రతికూలవైఖరి చూపకున్నందుకు ప్రెంచివారు సంతృప్తి తెలుపుచున్నారు ఉత్తర ఇండోచైనాకు 2000 టన్నుల బియ్యమును బొస్తుకుమారుగా సైగాంనుండి రవాణాచేయుటకు చైనా అధికారులతో ఫ్రెంచివారు ఒప్పందం చేసుకొనియున్నారు (రాయిటర్)

గాంధిమహాత్ముడు సేవాగ్రాం వీడడు

ప్రకృతి చికిత్సాభివృద్ధికై కృషి

పూనా, అక్టోబరు 30: గాంధి మహాత్ముని కార్యదర్శి యగు ప్యారీలాలుగారు ఇలా తెలియజేయుచున్నారు:

గాంధిమహాత్ముడు సేవాగ్రామం విడిచి మరొక ప్రాంతములో స్థిరవాసము నేర్పరచుకొనడు. భారతదేశములోని పేద జన సామాన్యమున కంతకును ప్రకృతి చికిత్స లభించునట్లుగా దానికి కొంత వ్యాప్తిని ప్రచారమును కలుగజేయుటకై గాంధి మహాత్ముడు శ్రద్ధవహించుచున్నాడు. ఈ విషయమై పూనాలోని ప్రకృతి చికిత్సాశ్రమ వైద్యులైన డాక్టర్ దిన్షా మెహతాగారితో కలిసి సంభాషిస్తున్నారు. మహాత్ముడేర్పాటుచేయబోవు ప్రకృతి చికిత్సాశ్రమము ఎక్కడ ఏర్పాటు అగునో అక్కడమాత్రము మహాత్ముడు సంవత్సరమంతటిలో కొలనిమాసములు మకాముగా నుండును. సేవాగ్రామమును పూర్తిగా విడిచిపెట్టి గాంధీజీ ఇకనుంచీపూనాలోనే ఉండవలసినదని పత్రికలలో ప్రకటించబడినందుకు మహాత్ముడు చింతించెను. సేవాగ్రామమును విడనాడి వెళ్లనని గాంధీజీ తన మిత్రులకు అందరకు తెలిసికొనవలెనని కోరుచున్నాడు.

శ్రీ ప్రకాశ్

బెనారెస్, అక్టోబరు 30: కేంద్ర శాసనసభకు పోటీ లేకుండా శ్రీ ప్రకాశ్ (కాంగ్రెస్) సభ్యుడయినాడు.

బందరు హిందుకాలేజీ విద్యార్థుల ఆందోళన

[ఆంధ్రపత్రికా విలేఖరి]

మచిలిపట్నము, అక్టోబరు 30 : ఆల్ ఇండియా స్టూడెంట్సు ఫెడరేషన్ మచిలిపట్నము శాఖవారున్నూ, కమ్యునిస్టులున్నూ పట్టణమంతా జండాలతో ఊరేగుతూ టవున్ స్టూడెంట్సు ఫెడరేషన్ కార్యదర్శి మల్లవరపు రామకృష్ణరావునూ, యం. ఆర్. యం. ప్రసాద్‌నూ కాలేజీనుంచి వెళ్లగొట్టినందుకు హిందూ కాలేజి ప్రిన్సిపాల్‌ను నిందిస్తూ కేకలు వేస్తూ పట్టణమంతా తిరిగినారు. ఈ విద్యార్థులను కాలేజీలో నుంచి వెళ్లగొట్టడానికి కారణము వీరు కమ్యునిస్టు కార్యక్రమములో పాల్గొనడము అని తెలుస్తున్నది.

ఈ ఇద్దరు విద్యార్థులనూ తిరిగి కాలేజీలో చేర్చుకో వలసిందని ఊరేగింపు సాక్షిగా చినారు.

కాలేజీ గేమ్సు కమిటి ఆర్థిక పరిస్థితులను గురించిన్నీ, ఆ కమిటి నిర్వహణను గురించి ప్రశ్నించి నందువల్లనూ కాలేజీ టీమును గుంటూరులో జరిగే యింటర్ యూనివర్సిటి పోటీ ఆటలకు పంపించవలసిందని కోరినందువల్లనున్నూ ప్రిన్సిపాల్‌కు కోపమువచ్చి వెళ్లగొట్టినట్లు విద్యార్థులు చెపుతున్నారు విద్యార్థులు పోయి గేమ్సు కమిటి ధనాన్ని గురించిన్నీ, దాని నిర్వహణను గురించిన్నీ తనను అడగరాదని ప్రిన్సిపాల్ అభిప్రాయము తెలియజేసినాడని విద్యార్థులు చెపుతున్నారు ఆంధ్రపత్రికా విలేఖరి ప్రిన్సిపాల్‌ను సందర్శించి ప్రశ్నించగా ఆ విద్యార్థులు కమ్యునిస్టు కార్యక్రమములో పాల్గొంటున్నారనిన్నీ, వారిదర్యము కాలేజి శ్రేయస్సుకు భంగకరములుగా ఉన్నవనిన్నీ అందువల్ల వారిని వెళ్లగొట్టవలసి వచ్చింది అనిన్నీ చెప్పినారు

విద్యార్థులు కాలేజీ కమిటీ కార్యదర్శి దగ్గరకు వెళ్లగొట్టిన విద్యార్థు విషయములో రాయబారము వెళ్లినారు కార్యదర్శి ఈ విషయములో ప్రమేయము కలగజేసకొంటామనిన్నీ, ప్రిన్సిపాల్ పొరపాటుచేసి ఉన్నటయితే వెళ్లగొట్టిన విద్యార్థులను తిరిగి చేర్చుకొనేట్లు చేస్తామనిన్నీ విద్యార్థులకు వాగ్దానము చేసినాడు విద్యార్థులు యీ చిక్కులోనుంచి బయటపడడానికి అన్ని శాంతియుత మార్గాలను అవలంబిస్తున్నారు

ఈ విషయములో ఏవయినా నిష్పాక్షికమయిన విచారణ సంఘమువారి ఎదుట విచారణకు సంధ్యముగా ఉన్నామని కూడా విద్యార్థులు చెపుతూన్నారు

ప్రకాశంగారి హెచ్చరిక

1 వ పేజీ తరువాయి

సెరింగినవాడనుటచేతను జస్టిస్ పార్టి అభ్యర్థి పోటీనుండి విరమించుకొని కాంగ్రెసుకు పోటీగా తాను నిలుచుటలేదని ప్రకటింపవలెనని సలహానొసంగుచున్నాను

ఇదివరకేమి జరిగియుండినప్పటికి, రంగమునుండి వైదొలుగుట ప్రతిపక్షముయొక్కయు, ప్రతి వ్

కీర్తిశేషులగు

శ్రీ ఖారిదేహాల్ శ్రీనివాసరావు

